క్లుప్తంగా

విధుల్లో చేరిన వైద్యాధికారి అనూహ్య


డాక్టర్ అనూహ్య

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఏరియా ప్రభుత్వాస్పత్రిలో గైనకాలజిస్టుగా డాక్టర్ జి.అనూహ్య మంగళవారం విధుల్లో చేరారు. ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలోని ఎంసీహెచ్‌లో పని చేస్తున్న ఆమె డిప్యూటేషన్‌పై ఇక్కడకు వచ్చారు. మాతాశిశు సేవలపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. గర్భిణులు ప్రభుత్వాస్పత్రిలో కాన్పులు చేయించుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

నియామకం

తల్లాడ: తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా తల్లాడ మండలం పినపాక గ్రామానికి చెందిన మోదుగు ఆశీర్వాదం నియమితులయ్యారు. ఈ మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఫోరం చైర్మన్ కేవీ కృష్ణారావు నుంచి మంగళవారం ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా ఆశీర్వాదం మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుల సమస్యల సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు.

తొలిమెట్టుపై అవగాహన

మధిర: మండలంలోని మాటూరుపేట ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మాటూరు హైస్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంఈఓ వై.ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలన్నారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సాయి కృష్ణమాచార్యులు, షేక్ ఇబ్రహీం, ఆంజనేయులు, వెంకటరావు, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయండి

తల్లాడ: వ్యవసాయ కార్మికుల సమస్యల కోసం ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు తెలిపారు. తల్లాడలోని దొడ్డా కృష్ణయ్య భవనంలో షేక్ మస్తాన్ అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీకీ బడ్జెట్లో నిధులు కోత విధించారని తెలిపారు. మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాంబాబు, మాదినేని రమేష్, సత్యనారాయణరెడ్డి, ఫకీరమ్మ, రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై ఓపెన్ ఫోరం

కారేపల్లి: ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో చేపట్టిన వివిధ పనులపై కారేపల్లి వైఎస్ఎస్ గార్డెన్‌లో అధికారులు సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం మంగళవారం నిర్వహించారు. మండలంలోని 41 గ్రామ పంచాయతీల్లో కూలీలు, మస్టర్లు, పనులపై ఈ నెల 15 నుంచి 25 వరకు డీఆర్పీల బృందం క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బృందం సమర్పించిన నివేదికలను అధికారులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీ ఏడీ శిరీష, ఏపీడీ శ్రీదేవి, ఎంపీపీ మాలోతు శకుంతల, జెడ్పీటీసీ వాంకుడోతు జగన్, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏపీఓ రంగనాయకమ్మ, ఈసీలు సుధీర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ టీపీలో చేరిక

ఏన్కూరు: మండలంలోని హిమామ్‌నగరలో వైఎస్ఆర్‌టీపీ కో ఆర్డినేటర్ ధర్మసోతు రాంనాయక్ అధ్వర్యంలో మంగళవారం కొంత మంది కార్యకర్తలు వైఎస్ఆర్ టీపీలో చేరారు. కార్యకర్తలకు ధర్మసోతు రాంనాయక్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టీపీ మండల అధ్యక్షుడు యరమల మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బీఎస్ లాల్, ప్రచార కమిటీ సభ్యుడు సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఓబీ గోడలపై పోస్టర్లు అంటిస్తే చర్యలు

మధిర: పట్టణంలోని ఆర్ఓబీ గోడలపై పోస్టర్లు అంటిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి హెచ్చరించారు. పట్టణ సుందరీకరణలో భాగంగా ఆర్ఓబీకి రంగులు వేయించి, వాల్‌పెయింటింగ్స్‌తో తీర్చిదిద్దినట్లు తెలిపారు. వీటిపై పోస్టర్లు అంటిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె ఓ ప్రకటనలో స్పష్టం చేశారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

వైరారూరల్: మండలంలోని ఖానాపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం సైన్స్ డే ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు ఒక్క చదువులోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ ఎస్టేట్స్ బాధ్యులు వత్సవాయి రవి, గాలి వెంకటాద్రి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్.లాల్ మహ్మద్, హెచ్‌ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మంగళవారం అన్ని మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. భారతదేశం గర్వించదగిన శాస్త్రవేత్త సీవీ రామన్ అన్నారు. సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పలు పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థల నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి కేపీఆర్ గౌతమ్ స్కూల్ సైన్స్ ఎక్స్‌పోలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య


మధిర: సమావేశంలో మాట్లాడుతున్న శీలం వెంకటరెడ్డి


పెనుబల్లి: లక్ష్యా పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన


ముదిగొండ: గోకినేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..


వైరారూరల్: గన్నవరం జెడ్పీహెచ్ఎస్‌లో..


కల్లూరులో..


కొణిజర్ల కస్తూర్బా పాఠశాలలో..


పెనుబల్లి: అడవిమల్లెల రెసిడెన్షియల్ పాఠశాలలో..


ఏన్కూరు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..


కారేపల్లి: కస్తూర్బాలో.. ప్రదర్శించిన రంగోళి


వైరా: బాలికల గురుకులంలో ఎగ్జిబిట్లను తిలకిస్తున్న ప్రిన్సిపాల్ రమ


సత్తుపల్లి పాఠశాలలో ఎగ్జిబిట్లతో విద్యార్థులు


కల్లూరు రూరల్: విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం


ఎర్రుపాలెం: రామన్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

విద్యాభివృద్ధి సాధించాలి

చింతకాని: విద్యార్థులు కష్టపడి చదువుతూ విద్యాభివృద్ధి సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోటు శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని కొదుమూరు ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు అమెరికాకు చెందిన గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ ద్వారా ఎన్నారై డాక్టర్ శ్రీనిగంగసాని అందజేసిన స్టడీ మెటీరియల్‌ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్టడీ మెటీరియల్ అందజేసేందుకు కృషి చేసిన గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ అధ్యక్షుడు పన్నెల జనార్దన్‌కు పత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామనర్సింహారావు, శ్రీనివాసరావు, సత్యానందం, పీఈటీ ఈర్ల భాగ్య, ఐఈఆర్పీ కేఎస్ కృష్ణారావు, సీఆర్పీ తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

కల్లూరు రూరల్: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని సేవాలల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం హోమగుండంలో నేతిని వేసి గిరిజన సంప్రదాయాల ప్రకారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన, తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్, ఎంపీడీఓ రవికుమార్, ఎంపీపీ బీరవెల్లి రఘు, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, రఘు, చందర్‌రావు, ఎస్సై రఘు, సర్పంచ్‌లు మోహన్, మాన్‌సింగ్, ఎంపీటీసీలు రుక్మిణి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

చింతకాని: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు తెలిపారు. మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని జెడ్పీ చైర్మన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కంటి బాధితులకు వైద్యం అందించి అవసరమైన వారికి ఉచితంగా కంటిఅద్దాలను అందిస్తుందన్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కుటుంబరావు, ఉపసర్పంచ్ నిర్మల, ఎంపీపీ పూర్ణయ్య, జెడ్పీటీసీ తిరుపతి కిషోర్, వైస్ ఎంపీపీ హనుమంతురావు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ మంగీలాల్, ఎంపీఓ రవీంద్ర ప్రసాద్, మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, పెంట్యాల పుల్లయ్య, బొడ్డు వెంకట్రామయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి


సత్తుపల్లి: మాట్లాడుతున్న చలమాల విఠల్

సత్తుపల్లి/కొణిజర్ల/ఏన్కూరు: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 1, 2, 3 తేదీల్లో చేపట్టిన అంగన్వాడీల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్, సీఐటీయూ వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు, పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక రావి వీరవెంకయ్య భవనంలో, కొణిజర్లలోని పల్లిపాడు అంగన్వాడీ సర్కిల్ సమావేశంలో ఐసీడీఎస్ సీడీపీఓ సరస్వతికి సమ్మె నోటీస్ అందజేశారు. ఏన్కూరు మండలంలో అంగన్‌వాడీల సమస్యపై నిర్వహించే రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల కార్యదర్శి ఏర్పుల రాములు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసేందుకు కేంద్రం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. 1న లింగాల ప్రాజెక్ట్ ముందు జరిగే ఒక్కరోజు సమ్మెల్లో టీచర్స్ మరియు ఆయాలు పాల్గొనాలని, 2,3వ తేదీల్లో ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ 3 రోజులు సెంటర్లు బంద్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రావుల రాజబాబు, మోరంపూడి పాండు, సర్వేశ్వరరావు, ఉదయ్‌శ్రీ, జె.జగన్నాథం, కుమారస్వామి, వలీ, లక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్లు సువార్త, అప్పమ్మ, లక్ష్మీ, ముంతాజ్, మమత, శారద, వాసవీ, సుశీల, శాంతికుమారి, అరుణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

చింతకాని: చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని మండల ప్రజాప్రతినిధులు ధ్వజమెత్తారు. పెండింగ్ బిల్లులపై స్పష్టమైన హామీ ఇచ్చేవరకు సమావేశాన్ని జరగనివ్వమని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఎంపీపీ జోక్యం చేసుకుని పెండింగ్ బిల్లులపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించుకుందామని చెప్పటంతో సమావేశాన్ని కొనసాగించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను వడ్డీలకు తెచ్చి పూర్తి చేసినప్పటికి ప్రభుత్వం బిల్లులను చెల్లించుటలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. గ్రామాల్లో గ్రామీణ క్రీడా ప్రాంగణాలను పూర్తి చేసినప్పటికీ బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకుడు గుంతలకు సంబంధించి మండలంలో చాలామంది లబ్ధిదారులకు డబ్బులు రాలేదన్నారు. బొప్పారం, గాంధీనగర్‌కాలనీలకు పెండింగ్ పనులు పూర్తి చేసి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తామని అధికారులు తెలిపారు. పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ జలాలను విడుదల చేశామని ఎన్నెస్పీ జేఈ సురేష్ తెలిపారు. విద్య, ఆరోగ్య, విద్యుత్, వ్యవసాయం, పశువైద్య, ఐసీడీఎస్, ఈజీఎస్, ఐకేపీ, మండల పరిషత్ ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను సమావేశంలో ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జెడ్పీటీసీ సభ్యుడు తిరుపతి కిషోర్, వైస్ ఎంపీపీ హనుమంతురావు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ రవీంద్ర ప్రసాద్, ఎంఈఓ శ్యాంసన్, మండల వైద్యాధికారులు వెంకటేశ్వర్లు, రాంజీ, వ్యవసాయాధికారి నాగయ్య, మండల ఇన్‌చార్జ్ ఏఈ రాంబాబు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో అధికారులను ప్రశ్నిస్తున్న రాఘవాపురం సర్పంచ్ గోవిందరావు

ప్రయాణికులకు మెరుగైన సేవలు

మధిర: ఆర్టీసీ ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని మధిర డిపో మేనేజర్ దేవదానం తెలిపారు. మంగళవారం మధిర డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర నుంచి మీనవోలుకి బస్సు సర్వీసు ఏర్పాటుచేయాలని ములుగుమాడు గ్రామం నుంచి బుచ్చిబాబు అడుగగా.. మేనేజర్ గతంలో ఈ సర్వీసు ఆదాయం సరిగా లేనందున రద్దు చేశామని, ప్రయాణికుల కోరిక మేరకు సర్వీసు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. మధిర నుంచి రామారావు మాట్లాడుతూ.. మధిర, కుర్నవల్లి, ఖమ్మం బస్ ఏర్పాటు చేయవలసిందిగా కోరగా, గతంలో ఆదరణ లేక ఆపామన్నారు. పలువురు టీచర్లు మధిర నుంచి నందిగామకు సాయంత్రం బస్ సౌకర్యం కల్పించాలని కోరగా.. త్వరలో తప్పకుండా బస్సు నడుపుతామని తెలిపారు.

అన్నారుగూడెంలో లక్ష్మీ గణపతి హోమం

తల్లాడ: సాయిబాబా దేవాలయం 15వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం లక్ష్మీ గణపతి హోమం, పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయంలో స్వామికి అభిషేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో హాజరై పూజలు జరుపుకున్నారు. అనంతరం ఆలయంలో తల్లాడకు చెందిన ప్రముఖ వ్యాపారి దారా విష్ణుమోహన్‌రావు 48వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్‌రావు, కమిటీ సభ్యులు విష్ణు మోహన్‌రావు దంపతులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మట్టా రాగమయి దయానంద్, తహసీల్దార్ గంటా శ్రీలత, సర్పంచ్ మమత, ఎంపీటీసీ గోవింద్ విజయలక్ష్మీ, ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్‌రావు, ఉప సర్పంచ్ గోవింద్ భాగ్యమమ్మ, తుమ్మలపల్లి రమేష్, సత్యావతి, రామారావు, గోపయ్య, మదనయ్య, సత్యం, సందీపులు, వెంకటేశ్వరరావు, జోసఫ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే బీజేపీ ధ్యేయం

పెనుబల్లి : ప్రజా సంక్షేమమే బీజేపీ ధ్యేయమని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెనుబల్లిలో జరిగిన ప్రజా గోసా బీజేపీ భరోసా యాత్ర సత్తుపల్లి నియోజకవర్గ ముగింపు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ నంబూరి రామలింగేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా మహ్మమద్ ఈసూబ్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్ర, బొర్రా నరసింహారావు, ఆపతిరామారావు, పర్సా రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి మధుసూధన్‌రావు, బాలకృష్ణారెడ్డి, కృష్ణయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు ఇన్వర్టర్ వితరణ

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలకు పేరెంట్స్ కమిటీ సభ్యులు రూ.33,500 విలువైన ఇన్వర్టర్‌ను వితరణ చేశారు. మంగళవారం వితరణ చేసిన ఇన్వర్టర్‌ను పేరెంట్స్ కమిటీ చైర్మన్ పొట్టపింజర చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి కోట లోకేశ్వరరావు, వైస్ చైర్మన్ గుటేడి బాబురావులు పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతికి అందజేశారు. కార్యక్రమంలో పేరెంట్ కమిటీ జాయింట్ సెక్రటరీ మోదుగ సుధాకర్, సభ్యులు వెంకటేశ్వర్లు, ముత్యాలరావు, జ్యోతి, రోజా, దేవమణి, రవికుమార్ తదితరులున్నారు.

మోటమర్రిలో పౌర హక్కుల దినోత్సవం

బోనకల్: మండలంలోని మొటమర్రి పంచాయతీలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. సర్పంచ్ ఇందు అధ్యక్షతన నిర్వహించిన సభలో తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ వేణుమాధవ్‌లు మాట్లాడారు. పౌరహక్కులకు భంగం కలిగించడం చట్టరీత్య నేరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

చివరి భూములకు నీరందించాలి

ముదిగొండ/బోనకల్: పంటలు ఎండిపోకుండా సాగర్‌కాలువ చివరి భూములకు సాగునీరు అందించాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొమ్మినేని రమేష్‌బాబు, మాజీ జెడ్పీటీసీ బుల్లెట్‌బాబులు, కాంగ్రెస్ బోనకల్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు అన్నారు. మంగళవారం ముదిగొండలోని మందరపు నాగేశ్వరరావు నివాసంలో, బోనకల్‌లో నిర్వహించి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పూర్తిస్థాయిలో సాగర్‌కాలువకు నీటి సరఫరా జరగడం లేదన్నారు. లేనియెడల దశలవారిగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో బీసీ సెల్ అధ్యక్షుడు కృష్ణ, మాజీ ఎంపీటీసీ వీరబాబు, రమేష్, వీరరాఘవులు, నాయకులు పైడిపల్లి కిషోర్, నల్లమోతు సత్యనారాయణ, కర్నాటి రామకోటేశ్వరరావు, సర్పంచ్‌లు సుబ్బారావు, రవి, భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌బాబు

సాగునీరు విడుదల చేయాలి..

కొణిజర్ల: సాగర్ జలాలు నిరంతరాయంగా విడుదల చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు షేక్ ఖాసీమ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండలంలోని ఎన్‌టీఆర్ నగర్‌లో సాగు అవుతున్న పంటలను పరిశీలించారు. నాయకులు ఉపేందర్, ఉపేందర్, అయోధ్య, నాగేష్ పాల్గొన్నారు.

క్రిస్టియన్లపై దాడులు హేయం

సత్తుపల్లిరూరల్: దేశంలో క్రిస్టియన్లపై దాడులు హేయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాసరావు అన్నారు. రేజర్ల గ్రామంలో మంగళవారం ఎన్‌సీసీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్, జిల్లా అధ్యక్షుడు సంఘసాని శ్రీనివాస్, జేమ్స్, నిరీక్షణరావు, సత్యానందం, సామేలు, నెహ్రూ, దేవయ్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి గ్రామంలో మంగళవారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ ఐలూరి లక్ష్మి, సొసైటీ చైర్మన్ ఐలూరి ప్రదీప్‌రెడ్డి ప్రారంభించారు. హోమియో పతి వైద్యులు డాక్టర్ నీలిమ, శ్రీనివాస్ నాయక్, దీపిక వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటయ్య, హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడి మృతిపై సంతాపం

ఖమ్మంమయూరిసెంటర్: మధిర మండలం మడుపల్లికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు పుచ్చకాయల పెద్ద నర్సింహారావు(80) మృతిపై పలువురు సంతాపం ప్రకటించారు. ఖమ్మంలోని తన కుమారుడి స్వగృహంలో మంగళవారం ఆయన మృతి చెందగా పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తదితరులు నివాళులర్పించారు. కాగా, నర్సింహారావు మృతిపై మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, నాయకులు సభ్యులు బాగం హేమంతరావు తదితరులు సంతాపం ప్రకటించారు.

టైలర్ల సంక్షేమానికి కృషి

ఘనంగా టైలర్స్ డే వేడుకలు


సత్తుపల్లి: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్

సత్తుపల్లి: టైలర్ల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. పట్టణంలోని కళాభారతిలో మంగళవారం జరిగిన టైలర్స్‌డే వేడుకలను ఆయన ప్రారంభించారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలీ, ఛాంద్‌పాషా, కృష్ణయ్య, టైలర్స్ యూనియన్ బాధ్యులు యాసీర్, మదీనాపాషా, వెంకటేశ్వరరావు, గిరి, పఠాన్ లాల్‌ఖాన్, ఆర్.శ్రీనివాసరావు, వైఎస్ఆర్, డీఎస్ చారి, జాన్‌టీ, రాము, సత్యం, సుబ్బారావు, నాగేశ్వరరావు, గ్రేస్ వేణి, ప్రణకీర్తి పాల్గొన్నారు.

వైరా: వైరాలో గాంధీ చౌక్‌లో వైరా టైలర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ హో చిత్రపటానికి పూల మాలలేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సంసోన్, ఉపాధ్యక్షుడు భహుదల్లా, సొసైటీ అధ్యక్షుడు శివరామకృష్ణ, కార్యదర్శి పద్మారావు, బొగ్గారపు సునీత, దుర్గ, భద్రావతి, అరుణ, జీకేమూర్తి, రంగయ్య, శివారెడ్డి, గోపాలరావు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.


వైరా: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కల్లూరు: కల్లూరులో టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ కనిపెట్టిన శాస్త్రవేత్త విలియమ్స్‌హో చిత్రపటంతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గట్ల మహేష్, టైలర్లు శ్రీనివాసరావు, కాంతారావు, నరసింహారావు, వెంకటేశ్వరరావు, రంగారావు పాల్గొన్నారు.

పెనుబల్లి : పెనుబల్లి మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా టైలర్స్‌డే సందర్భంగా జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలర్లు ఎస్‌కె భాజీ, గౌస్, వెంకటేశ్వరరావు, మల్లెల శ్రీను, అబ్దుల్, పానెం నాగేశ్వరరావు, సీఐటీయూ నాయకులు చలమాల విఠల్‌రావు పాల్గొన్నారు.

ముదిగొండ: ముదిగొండలో మంగళవారం ఎస్‌వైకే, మాతృశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన టైలర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కుట్టు శిక్షణ కేంద్రంలో దిశ కమిటీ డైరెక్టర్ చింతలచెర్వు లక్ష్మి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సామినేని రవి, డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ అలేఖ్య, కుట్టు శిక్షణ కేంద్రం మహిళలు పాల్గొన్నారు.